# మా రైలు ప్రయాణం ★ ★ ★

శ్రీ శిలేమాన్

ప్రచండవేగంతో పోతూవుంది రైలుబండి. విజయనగరం వెళ్లుతున్నాము నేను, కృష్ణమూర్తి. మేము కూర్చున్న పెట్టె చాల పెద్దదని చెప్పవచ్చు. పెట్టె ఎంతవిశాలమైనప్పటికి ప్రయాణీకులసంఖ్య అధికముగాఉండటంచేత క్రిక్కిరిసి కూర్చోవలసివచ్చింది. మా బెంచిమీద మొత్తము ఏడెనిమిదిమంది ఉంటాము. బెంచి చిట్టచివర కూర్చొనిఉంది ఒక పూర్వసువాసిని. ఆమెముఖంలో సనాతనాచారాలు, సనాతనధర్మాలు స్ఫుటంగా ద్యోతకమవుతున్నాయి. షుమారు యాభై సంవత్సరాలుంటాయి ఆబిడవయసు. తెల్లటిపైను, ఆకురాయిలాగా (అప్పు● బోడిగుండుచేయించుకొని నాలుగైదురోజులైంది కాబోలు!) గరుకుగా ఉన్నతల; ఇది ఆమె నిరాడంబరవేషం. ఆమె బోడిగుండును చూచినపుడు నాకు "తిలతండుల న్యాయము" జ్ఞప్తికి వచ్చింది.

ప్రయాణీకులందరు లోకాభిరామాయణంలో మునిగిఉన్నారు. కొందరు సినిమాప్రపంచమునుగూర్చి మాట్లాడుతున్నారు. మరికొందరు యుద్ధవిషయాల్ని గూర్చి సంభాషిస్తున్నారు. మధ్యమధ్య "హిట్లరు" దురంతాలు వర్ణించబడుతున్నాయి. ఒకచోట రెండు ప్రజలదుస్థితినిచూచి విచారించుచున్నారు. ఈవిధంగా ఎవరికితోచింది వాళ్లు మాట్లాడుతున్నారు. అమిత కుతూహలంతో కృష్ణమూర్తి ఒక కథలపత్రికని చదువుతున్నాడు. నేను నా ఊహాప్రపంచంలో ప్రయాణంచేస్తున్నా. ఇంతలో రైలుబండి స్టేషన్ను సమీపించింది.

కొంతమంది ఎక్కారు. మరికొంతమంది దిగారు. మొత్తానికి పెట్టె మళ్ళి భర్తీఅయింది. బండిస్టార్టు అయింది. ఇంతలో యువతిచెవుల్లో లోలాకులు చేతిలో సంచి ఊగుతుండగా రైలెక్కింది. నాకు చాలా ఆశ్చర్యంవేసింది. ఆయువతిచేసిన "సాహసకృత్యము" (బండి మోషన్‌లోఉన్నప్పుడుఎక్కుట) స్త్రీ స్వాతంత్ర్యానికి, స్త్రీ సాహసానికి చిహ్నమా? లేక నవనాగరికత ప్రబలినదినాల్లో. ఒకఫ్యాషనా? అని నాకు సందేహం కలిగింది. ఆ యువతిలో నవనాగరికతఅంతా మూర్తీభవించిందా అనిపిస్తుంది. చేతిలో "ఇంగ్లీషు పేపరు" చేతికి రిష్టువాచి, కళ్ళజోడు, కాళ్ళజోడు, ఇది ఆమె బాహ్యవేషం. అవును! ఈ కిరస్తానిభాష వస్తేనేకదూ ఈ దురభ్యాసాలు అలవట్టానికి అవకాశం అయింది.

ఆమె ప్రక్కనకూర్చునిఉన్న ఒక పెద్ద దాడీవాలా సాహేబుగారిని సరదుమని దబాయించింది. పొడుగుపాడి తనగడ్డాన్ని సవరించుకొంటూ ఆసాహేబుగారు "హేమిటీ? గడ్‌బిడ్ చేస్తావ్. మీ కిస్త్రీలకి వేరెపెట్టెహెస్తె హిక్కడ్కి హెందుక్కు వచ్చావ్. హొచ్చినదాన్వి హెక్కడో హక్కడ కూర్చోక దబాయిస్తావ్" అని గాండ్రించాడు. పాపమాయువతి తెల్లపోయింది. సాహేబుగారి ప్రచండస్వరం కృష్ణమూర్తిపఠనానికి అంతరాయం కల్పించింది. ఏమిటా విషయం అని తలఎత్తాడు కృష్ణమూర్తి.

కృష్ణమూర్తి:—హల్లో! కమలా? ఎక్కడికి ప్రయాణం?

కమల:—(మాకు దగ్గరలో ఒకచోటకూర్చుండి) ఓహో! మీరా? ఈ సెలవుల్లో ఏమితోచదని టూరింగ్●చేస్తున్నా. మీరెక్కడికీ ప్రయాణం?

ఇంతలో మాకు దగ్గరగాకూర్చున్న విధవావిడ "అయ్యో, ఇదేమిచోద్యమమ్మా! టూరింగులట! మీటింగులట! వీరిపాడె! పచ్చిపద్దులు. పూజాలేదూ? పునస్కారంలేదు? ముక్కు మూసుకొని మగనిసేవ చేస్తూ యింట్లో కూర్చోక ఇదేమి విడ్డూరమమ్మా? సెలవుదినాల్లో ఏమీతోచదట! ఆధ్యాత్మకరామాయణకీర్తనలు పాడుకుంటూ ఆ ఏకో నారాయణమూర్తిని స్మరిస్తూ కాలక్షేపంచేయకూడదూ? అహోరాత్రాలు వంటయింట్లో మగ్గుతుండేతల్లికి సాయంచేయరాదా? పరపురుషులతో ఫలహారాలు......విహారాలు...... అయ్యో!......అయ్యో! ఇంకేమైనా ఉందీ? పాపం బద్దలైపోదూ? అందుకేకాబోలు ఆ ఆదినారాయణుడు కల్క్యవతారుడై పాపాత్ముల్ని సంహరించటానికై కలియుగంలో జన్మిస్తాడని పురాణంలో. చెప్పబడి

యుంది. అయ్యో!......దేవుడా! ఇంకా ఈ పాపిష్టి జీవాన్ని ఎందుకు వుంచావురా? ఈ పాపకార్యాల్ని, ఈ పాతకప్రపంచాన్ని చూడమని ఉంచావటరా? అయ్యో......అయ్యో"......అని గోణుక్కోవటం నాకు వినిపించింది.

ప్రక్కన కూర్చున్న సాహేబుగారు అదే విషయాన్ని పురస్కరించుకుంటూ యిలా ప్రశ్నించాడు. "హేమిటీ? పంతుల్జీ! స్త్రీ స్వాతంత్ర్యం కావాలా అని ఘుడ్‌బిడ్ చేస్తారూ. స్త్రీ స్వాతంత్ర్యం హంటె హేదేనా?" సమాధానం చెప్పటానికి మాకు ఏమితోచక మేము వినివిననట్లు నటించాము.

కమలముఖం ఎర్రనైంది. క్రోధవీక్షణాల్తో ఆ సాహేబుగార్ని చురచురచూసింది. "తనులపాకు కిల్లీ"ని నమలినట్లు నమలుదామనిపించింది. ఏదో అనటానికి ఆమె చిరుపెదవులు సంచలించినాయి.

ఇంతలో మరొక సనాతనబ్రాహ్మణుడు సాహేబుగారితో ఏకీభవిస్తూ——"ఆ! ఏమమ్మా? అంత కోపం? నిజమాడితే నిష్ఠూరమన్నారు ఇదేకాబోలు! ఆ సాహేబు చెప్పినట్లు స్త్రీ స్వాతంత్ర్యం అంటే యిదేనా?........." అని ప్రారంభించాడు. కమల కోపానికి కంతంలేదు. క్రోధంఅంతా ఒక్కపర్యాయం క్రక్కింది——"మూర్ఖుడా!......

శ్రుతిమించి రాగంలోపడింది. ఆ సంభాషణలో కృష్ణమూర్తి శోక్యం కలుగజేసికొన్నాడు. "ఇదిగో! శాస్త్రిగారూ? మీరుకూడ అలా అంటే ఎలాగూ? నవనాగరికతప్రబలినదినాల్లో ఆమాత్రం స్వాతంత్ర్యము లేకుండా ఎలా ఉంటుంది!" అని సమాధానపరిచాడు. ఇక్కడ నాకు ఇంకొకసందేహం కలిగింది. కమలకు పూతగా అన్నాడా? లేక పరిహాసంగాఅన్నాడా? అని.


# ఆరోగ్యసుధ

సమస్త సెగ సవాయి వ్యాధులకు

20 సంవత్సరములనుండి మా అనుభవములో నున్నది.

సెగవ్యాధులు జీర్ణించుట, సవాయివ్యాధులు జీర్ణించుట, చర్మదోషములు, మూత్ర నాళము నందలిమంట, మూత్రము సన్నముగ వచ్చుట, కీళ్లనొప్పులు, ఉడుకు వ్యాధులు, శుక్లనష్టము మొదలగువానికి దివ్యామృతము. సుమారు 1 నెలకు 1 తులం రు 4.

# స్త్రీసుధ

(స్త్రీల సమస్త వ్యాధులకు) 20 సంవత్సరములనుండి మా అనుభవములో నున్నది.

మైల సరిగ కాకుండుట, ఋతుశూల, తెలుపుబట్ట, మైల అధికముగా అగుట మొదలగువానికి

1 నెలకు 1 తులం రు 3.

N. B:— ఇంకను 250 రకముల ఔషధములును, మరికొన్ని అనుభూతమందులును, మాచే రచింపబడిన ప్రసిద్ధములగు ఆయుర్వేద గ్రంథములును మావద్ద దొరకును.

## డాక్టర్. శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి, బెజవాడ.

మా అనుభూతమందులకును మా గ్రంథములకును ప్రసిద్ధమగు ప్రతిషాపులోను అడుగవలయును.